# గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### డీఆర్డీవో శ్రీనివాస్ కుమార్



ఎల్కతుర్తి : హైస్కూల్‌లో చెత్తను శుభ్రం చేస్తున్న డీఆర్డీవో శ్రీనివాస్‌కుమార్, తదితరులు



న్యూశాయంపేట : కాలనీలో చీపుర్లతో ఊడుస్తున్న కార్పొరేటర్,సిబ్బంది,స్థానికులు

ఎల్కతుర్తి, అక్టోబర్ 1 : ప్రజలు తమ పరిసరాలతో పాటు గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకునేందుకు కృషి చేయాలని డీఆర్డీవో శ్రీనివాస్‌కుమార్ సూచించారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఎల్కతుర్తి హైస్కూల్‌లో గంట పాటు చేసిన శ్రమదానంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల పరిసర ప్రాంతాలను చీపుర్లతో శుభ్రం చేశారు. అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. డీఆర్డీవో శ్రీనివాస్ కుమార్ మాట్లాడుతూ చెత్త రహిత దేశం, రాష్ట్రంగా తీర్చిదిద్దుకునేందుకు ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయన్నారు. ఇందులో ప్రజలు తమవంతు సహకారాన్ని అందించాలని కోరారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం అన్ని గ్రామాలకు చెత్తను తీసుకెళ్లేందుకు ట్రాక్టర్లు, డంపింగ్ యార్డులను ఏర్పాటు చేసిందన్నారు. ప్రజలు వీటిని వినియోగించుకొని గ్రామాల పరిశుభ్రతకు తోడ్పడాలని కోరారు. దీన్ని నిరంతర ప్రక్రియగా కొనసాగించాలని సూచించారు. కార్యక్రమంలో డీఎల్‌పీవో బీ సుదర్శన్, ఎంపీడీవో తూర్పాటి సునీత, ఎంపీవో రవి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు కడారి రాజు, ఉప సర్పంచ్ వల్లాల శ్వేత, ఏపీవో అనిత, ఐకేపీ ఏపీఎం రవీందర్, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

**నిట్‌లో..**

హనుమకొండ చౌరస్తా : నిట్‌లోని డిపార్ట్మెంట్ ఆఫ్ డ్రింకింగ్ వాటర్ అండ్ శానిటేషన్, హౌసింగ్ అండ్ అర్బన్ అఫైర్స్ మినిస్ట్రీ ప్రారంభించిన స్వచ్ఛతా హీ సేవా ప్రచారంలో భాగంగా 'ఏక్ తారీఖ్-ఏక్ ఘంటా' కార్యక్రమాన్ని నిర్వహించారు. పరిశుభ్రత సందేశాన్ని వ్యాప్తిచేయడానికి ముందుకు వచ్చిన వలంటీర్లను నిట్ డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుధి అభినందించారు. అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు ర్యాలీ నిర్వహించా రు. అనంతరం క్యాంపస్‌లోని స్టాఫ్ క్వార్టర్స్ దగ్గర క్లీనింగ్ డ్రైవ్ నిర్వహించారు. సుమారు 200 మంది వాలంటీర్లు పాల్గొన్నారు.

**కాకతీయ కాలనీలో..**

న్యూశాయంపేట : పరిసరాల పరిశుభ్రతతో సంపూర్ణ ఆరోగ్య సాధ్యమవుతుందని 49వ డివిన్ కార్పొరేటర్ ఏనుగుల మానస అన్నారు. డివిజన్‌లోని కాకతీయ కాలనీ ఫేజ్-3లో వార్షిక స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వచ్ఛత లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.



మర్రిపెల్లిగూడెంలో బాధితులను పరామర్శిస్తున్న ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి

## బాధిత కుటుంబాలకు కౌశిక్‌రెడ్డి పరామర్శ

కమలాపూర్, అక్టోబర్ 1: మండలంలోని మర్రిపెల్లిగూడెం గ్రామంలో ఇటీవల పోరండ్ల వెంకట్రాజం, పాక మురళి మృతిచెందగా బాధిత కుటుంబాలను ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి ఆదివారం పరామర్శించారు. వారి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే, రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ సోషల్ మీడియా కన్వీనర్ బుల్‌రెడ్డిని కూడా పరామర్శించి అతడి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. ఎమ్మెల్సీ వెంట బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు కదురు తిరుపతి, నాయకులు తక్కళ్లపల్లి సత్యనారాయణరావు, ఇనుగాల విజయ్, ఏలిమి కుమారస్వామి, రమేశ్ ఉన్నారు.

## జాగృతి జిల్లా కోకన్వీనర్‌గా మంజులా రావు



కాజీపేట, అక్టోబర్ 1 : కాజీపేట 61వ డివిజన్ ప్రశాంత్‌నగర్‌కు చెందిన పాకనాటి మంజులా రావును భారత జాగృతి హనుమకొండ జిల్లా కోకన్వీనర్‌గా నియమించినట్లు జాగృతి జిల్లా అధ్యక్షుడు మూల రాము గౌడ్ తెలిపారు. కాగా, మంజులా రావు మాట్లాడుతూ తనపై నమ్మకంతో పదవిని కట్టబెట్టినందుకు శక్తి వంచన లేకుండా జాగృతి బలోపేతానికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. పదవి రావడానికి సహకరించిన జాగృతి గౌరవ అధ్యక్షురాలు కవిత, నాయకులు దాస్యం విజయ్‌భాస్కర్, కోరబోయిన విజయ్ కుమార్, మూల రాము గౌడ్, నవీనాచారి, రాజీవ్ సాగర్ తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.

## బీఆర్ఎస్‌వీ 48వ డివిజన్ కమిటీ ఎన్నిక



నియమక పత్రాన్ని అందజేస్తున్న నాయకులు

కాజీపేట, అక్టోబర్ 1 : పట్టణంలోని 48వ డివిజన్‌లో ఆదివారం బీఆర్ఎస్వీ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమానికి బీఆర్ఎస్‌వీ జిల్లా కోఆర్డినేటర్ బైరపాక ప్రశాంత్, టీజేఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు శ్రీకాంత్ చారి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. డివిజన్ అధ్యక్షుడిగా జనగాం రాజేశ్, ఉపాధ్యక్షులుగా గిరిధర్, తాళ్ల రాజేందర్, జన్ను నాగేశ్, జనరల్ సెక్రటరీగా మోడెం వేణు, సోషల్ మీడియా కన్వీనర్‌గా వంశీని నియమించి నియామక పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు హరినాథ్, సీనియర్ నాయకులు మాల కుమ్మరి పరశురాములు పాల్గొన్నారు.

## ఎన్ఐపీసీసీడీ శిక్షణకు డాక్టర్ పరికి సుధాకర్

వరంగల్,అక్టోబర్ 1 : నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ కోఆపరేషన్ అండ్ చైల్డ్ డెవలప్‌మెంట్ (ఎన్ఐపీసీసీడీ) శిక్షణకు జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యుడు డాక్టర్ పరికి సుధాకర్ ఎంపికయ్యారు. ఈ నెల 4 నుంచి 6 వరకు న్యూఢిల్లీలో బాలల న్యాయ చట్టం, నియమాల అమలుపై జరిగే శిక్షణలో ఆయన పాల్గొననున్నారు. తెలంగాణ రాష్ట్ర చైల్డ్ వెల్ఫేర్ కమిటీ నుంచి ఇద్దరు ఎంపిక కాగా, అందులో పరికి సుధాకర్ ఉన్నారు. శిక్షణకు ఎంపికైన సుధాకర్‌ను చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ అన్నమనేని అనిల్‌రావు, సభ్యులు రాజేంద్రప్రసాద్, కంజాపురం దామోదర్, హైమావతి అభినందించారు.




సమావేశంలో మాట్లాడుతున్న సీఎండీ గోపాలరావు

## రిటైర్డ్ ఉద్యోగుల సేవలు మరువలేనివి

### సీఎండీ అన్నమనేని గోపాలరావు

న్యూశాయంపేట, అక్టోబర్ 1 : ఎన్పీడీసీఎల్ అభివృద్ధి కోసం ఇంజినీర్లు, ఉద్యోగులు చేసిన సేవలు మరువలేనివని సీఎండీ అన్నమనేని గోపాల్‌రావు అన్నారు. హంటర్‌రోడ్డు విద్యుత్‌నగర్‌లోని రిటైర్డ్ ఎలక్ట్రిసిటీ ఇంజినీర్స్ వెల్ఫేర్ అసోసియేషన్(రీవాక్)లో ఆదివారం రిటైర్డ్ ఇంజినీర్స్ ఉద్యోగుల సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా సీఎండీ గోపాల్‌రావు పాల్గొని మరణించిన రిటైర్డ్ విద్యుత్ ఇంజినీర్లకు నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రిటైర్డ్ ఉద్యోగుల సేవలు స్మరించుకోవడం గొప్ప విషమన్నారు. వారు సంస్థ అభివృద్ధికి అందించిన సేవలను భవిష్యత్ తరాలకు తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఎలక్ట్రిసిటీ ఇంజినీర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ ఎన్ భీమ్‌రావు, సభ్యులు సుధాకర్‌రెడ్డి, ప్రసాదరాములు, మోహనమురళి, రామ్మోహన్‌రావు, రామ్‌గోపాల్‌రావు, చంద్రప్రకాశ్‌రావు, దామోదర్‌రెడ్డి, జగన్నాథరెడ్డి పాల్గొన్నారు.



రక్తదానం చేస్తున్న యువకులతో ఖుస్రు పాషా, రాజు

## రక్తదానంతో ప్రాణదాతలు కావాలి

మడికొండ, అక్టోబర్ 1 : ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ప్రాణదాతలుగా మారాలని దర్గా పీఠాధిపతి ఖుస్రూ పాషా పిలుపునిచ్చారు. గ్రేటర్ 63వ డివిజన్ కాజీపేట జామా మసీదులో ఆదివారం మిలాద్ ఉల్ నబీని పురస్కరించుకుని రక్తదాన శిబిరం నిర్వహించారు. కార్యక్రమాన్ని కాజీపేట ఇన్‌స్పెక్టర్ సార్ల రాజుతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా 35 మంది రక్తదానం చేశారు. కార్యక్రమంలో పీస్ కమిటీ అధ్యక్షుడు సయ్యద్ సర్వర్, మిట్టపల్లి రవి, ఎండీ సోని, షేక్ మహమూద్, ఎస్కే షారూఖ్, సయ్యద్ హబీబ్, పిట్టల కల్యాణ్, డివిజన్ నాయకులు బెదరకోట రంజిత్‌కుమార్, నూనె శ్రీను, దువ్వ కనకరాజు పాల్గొన్నారు.

## ఉప్పల్ మండలం చేయాలని కేటీఆర్‌కు వినతి



కేటీఆర్‌కు వినతి పత్రం ఇస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కమలాపూర్, అక్టోబర్ 1: ఉప్పల్ మేజర్ గ్రామపంచాయతీని మండలం చేయాలని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి కే తారకరామారావును హైదరాబాద్‌లో ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక నాయకులు ఆదివారం కలిసి వినతి పత్రం అందజేశారు. ఉప్పల్ గ్రామానికి ఉన్న వసతుల గురించి ఆయనకు వివరించారు. అలాగే, ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావును కూడా కలిసి మరోసారి విజ్ఞప్తి చేశారు. దీంతో సానుకూలంగా స్పందించిన మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు స్వర్గం రవి, నాయినేని తిరుపతిరావు, సర్పంచ్ ఎర్రబెల్లి దేవేందర్‌రావు, ఎంపీటీసీ సంపత్‌రావు, సింగిల్ విండో డైరెక్టర్ సత్యనారాయణరావు, మాజీ జడ్పీటీసీ నవీన్‌కుమార్, గ్రామ అధ్యక్షుడు జక్కుల రాజు, మాజీ సర్పంచ్‌లు మొండయ్య, వాణీరావు పాల్గొన్నారు.

## అసభ్య ప్రవర్తన.. కేసు నమోదు

సుబేదారి, అక్టోబర్ 1: వివాహితపై టింబర్‌డిపో యజమాని అసభ్యకరంగా ప్రవర్తించాడు. బాధితురాలి పిర్యాదు మేరకు అతడిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. హనుమకొండ పోలీసు స్టేషన్ పరిధిలోని పెద్దమ్మగడ్డ జయశంకర్ కాలనీకి చెందిన టింబర్ డిపో యజమాని మంతు సంతోశ్ ఓ మహిళపట్ల అసభ్యకరంగా ప్రవర్తించగా ఆమె ఆదివారం పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నామని పోలీసులు తెలిపారు. సంతోష్ గతంలో కూడా మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించినట్లు పోలీసులు చెబుతున్నారు.

## పద్మశాలి ఉద్యోగులకు సన్మానం

న్యూశాయంపేట, అక్టోబర్ 1 : హంటర్‌రోడ్డులోని బీసీ నేత భవన్‌లో తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో ఉత్తమ ఉద్యోగులుగా అవార్డు పొందిన పద్మశాలీలకు ఆదివారం ఆత్మీయ అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా 25 మందిని సన్మానించారు. జిల్లా మైనార్టీ అభివృద్ధి శాఖ అధికారి మేన శ్రీను, అసోసియేషన్ అధ్యక్షుడు కుసుమ సత్యనారాయణ, కార్యదర్శి ధర్మదేవ్, బింగి సురేశ్, చేరాల మురళీకృష్ణ, రాష్ట్ర నాయకులు నవీన్‌కుమార్, మల్లికార్జున్, రాజమౌళి, ఉమాదేవి, రమాకాంత్, తిరుపతయ్య పాల్గొన్నారు.

## మహిళ దారుణ హత్య

### పుస్తెలతాడు, నెక్లెస్ కోసమే ఘాతుకం

శంకరపట్నం, అక్టోబర్ 1: కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం తాడికల్ గ్రామ శివాలయ ఆవరణలో ఓ మహిళ దారుణ హత్యకు గురైంది. హుజూరాబాద్ రూరల్ సీఐ సంతోష్‌కుమార్ వెల్లడించిన ప్రాథమిక సమాచారం ప్రకారం.. హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలం భీంపల్లికి చెందిన గుండారపు ప్రమీల (55) ఇటీవల అర్కండ్ల గ్రామంలోని తన తల్లిగారి ఇంటికి వచ్చింది. వృద్ధుడైన తండ్రి ఇజ్జిగిరి కొమురయ్య ఆరోగ్యం సరిగా లేకపోవడంతో ఆదివారం ఉదయం తండ్రిని వెంటబెట్టుకొని మొలంగూర్‌లోని ఓ భూత వైద్యుడి వద్దకు తాయెత్తు కట్టించేందుకు వెళ్లింది. అక్కడ సమయానికి భూత వైద్యుడు లేడు. అనంతరం అక్కడ వీరిని గమనించిన ఓ ఆటోడ్రైవర్ తాడికల్ ఆలయంలో తాయెత్తు కట్టిస్తానని నమ్మబలికి వారిని ఆటోలో ఎక్కించుకుని తాడికల్ శివాలయం వైపు పోనిచ్చాడు. అక్కడ వృద్ధుడైన తండ్రి కొమురయ్య చూస్తుండగానే మహిళ తల, చాతీపై కత్తితో పొడిచి పుస్తెలతాడు, నక్లెస్ ఎత్తుకొని పారిపోయి ఉంటాడని అనుమానం వ్యక్తం చేశారు. అరుపులను విన్న గ్రామస్తులు వచ్చి పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు అక్కడకు చేరుకునే సరికే మహిళ మృతి చెందింది. హుజూరాబాద్ ఏసీపీ జీవన్‌రెడ్డి, జమ్మికుంట టౌన్ సీఐ రమేశ్, శంకరపట్నం ఎస్ లక్ష్మారెడ్డి, వీణవంక ఎస్ఐ ఆసిఫ్, ఏఎస్ఐలు వెంకటేశ్వర్‌రెడ్డి, సుధాకర్, సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకుని హత్యోదంతాన్ని పరిశీలించారు. హత్యా ప్రదేశానికి క్లూస్ టీంను రప్పించారు. ఆధారాలు సేకరించారు. పోలీసులు సీసీ పుటేజీలను పరిశీలిస్తున్నారు. త్వరలోనే నిందితుడిని పట్టుకుంటామని సీఐ తెలిపారు.



పాలకవర్గాన్ని సన్మానిస్తున్న టీఎన్జీవోస్ నాయకులు

## చాంబర్ సభ్యులకు టీఎన్జీవోస్ సన్మానం

వరంగల్, అక్టోబర్ 1 : చాంబర్ ఆఫ్ కామర్స్ 75 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా టీఎన్‌జీవోస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో చాంబర్ పాలకవర్గాన్ని ఆదివారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో టీఎన్‌జీవోస్ కార్యదర్శి బైరి సోమయ్య, అసోసియేట్ అధ్యక్షుడు పుల్లూరు వేణుగోపాల్, కోశాధికారి పీ రాజేశ్, నాయకులు శ్యాంసుందర్, లక్ష్మీప్రసాద్, భాస్కర్, అశోక్, సలీం, రాజమౌళి, సురేశ్, రాజేశ్‌ఖన్నా, రాంప్రసాద్, రాజీవ్, పైడి రాజు, శ్రీనివాస్, గౌతమ్, అనూప్, ప్రణయ్, పృథ్వీరాజ్, సుధాకర్ పాల్గొన్నారు.